# కిక్కిరిసిన ప్రజావాణి

26/12/11 Sakshi

• తరలివచ్చిన బాధితులు • అర్జీలు స్వీకరించిన కలె



వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ స్మితా సబర్వాల్

కలెక్టరేట్, న్యూస్‌లైన్ : వివిధ సమస్యలతో వచ్చిన బాధితులతో కలెక్టరేట్‌లోని ప్రజావాణి ఆడిటోరియం కిక్కిరిసింది. ఉదయం పది కాకముందు నుంచే బాధితులు తరలివచ్చారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, రేషన్‌కార్డులు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ విజ్ఞప్తులు సమర్పించారు. వారి నుంచి కలెక్టర్ స్మితా సబర్వాల్ అర్జీలు స్వీకరించారు. పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి సుధ పరిశీలించారు.

## పర్మినెంట్ చేయండి



నా భర్త కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేసేవారు. అనారోగ్యంతో చనిపోయాడు. ఆయన స్థానంలో నేను పనిచేస్తున్నాను. ఇద్దరు పిల్లలు సౌజన్య, సుధీర్ ఉన్నారు. పర్మినెంట్ చేసి నాకుటుంబాన్ని ఆదుకోవాలి. **- నాగవెళ్ల పద్మ, కరీంనగర్**

## సర్టిఫికెట్ ఇవ్వడంలేదు



నాకు ఇద్దరు సంతానం. అక్టోబర్ 1న సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నా. వైద్యురాలు తిరుమలాదేవీ శస్త్రచికిత్స చేశారు. సర్టిఫికెట్ కోసం వెళితే పట్టించుకోవడం లేదు. నాకు సర్టిఫికెట్ ఇప్పించండి. **- తేల్ల సరిత, సిరిసిల్ల**

---

KARIMNAGAR 26/12/2011

# గ్రీవెన్స్‌సెల్.. జిల్లా నంబర్ వన్

- ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రకాశం, విశాఖ జిల్లాలు
- కలెక్టర్ స్మితా సబర్వాల్ వెల్లడి

SAKSHI



మాట్లాడుతున్న కలెక్టర్ స్మితా, చిత్రంలో ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి పి.సుధ, జేసీ అరుణ్‌కుమార్, డీఆర్వో బీఆర్ ప్రసాద్

కలెక్టరేట్, న్యూస్‌లైన్ : ప్రజా విజ్ఞప్తుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ స్మితా సబర్వాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఆమె సమావేశమయ్యారు. జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శ్రీసుధ పాల్గొని ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 31,773 విజ్ఞప్తులు, దరఖాస్తులు రాగా, 30,501 విజ్ఞప్తులను పరిష్కరించామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావాణి సమస్యల పరిష్కారంలో 95.39 శాతం సాధించి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. 92.22 శాతంతో ప్రకాశం జిల్లా ద్వితీయ స్థానం, 86.69 శాతంతో విశాఖపట్నం జిల్లా తృతీయ స్థానంలో ఉన్నాయన్నారు. జిల్లాను నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. 30 రోజుల్లో విజ్ఞప్తులను పరిష్కరించని అధికారులు 30 మంది ఉన్నారని, వారంతా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అరుణ్‌కుమార్, డీఆర్వో బాలాజీ రంజిత్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

---



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా జడ్జి శ్రీసుధ వచ్చారు. కలెక్టర్‌స్మితా సబర్వాల్‌తోపాటు కూర్చొని ప్రజా ఫిర్యాదులను పరిశీలించారు. - న్యూస్‌టుడే, మంకమ్మతోట

EENADU-KARIMNAGAR

---

EENADU - 2 B 26/12/11

# ప్రజావాణి ద్వారా 30,501 విజ్ఞప్తుల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ స్మిత

**కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే:** ప్రజావాణి ద్వారా ఇంత వరకు 30,501 విజ్ఞప్తులు పరిష్కారించామని జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పరిష్కార ప్రగతిని సమీక్షించారు. ప్రజావాణిలో 31,773 విజ్ఞప్తులు, దరఖాస్తులు నమోదు కాగా వాటిలో 30,501 పరిష్కరించామన్నారు. మిగిలిన వాటిని సంబంధిత అధికారులు ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలని సూచించారు. 30 రోజులకు మించి విజ్ఞప్తులను పరిష్కరించని అధికారులు 30 మంది ఉన్నారని వారంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కరించాలని తెలిపారు. అక్టోబరు మాసానికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా 95.39 శాతంతో అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. ఇందుకు కారకులైన అధికారులందరినీ కలెక్టర్ అభినందించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించేందుకు జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి పి. శ్రీసుధ సోమవారం సమావేశానికి హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ హెచ్. అరుణ్‌కుమార్, డీఆర్వో పీబీఆర్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.